ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

బులెటిన్ నెం. XXXVI/27/2025

రాష్ట్ర రైతాంగానికి

వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 05.04.2025 (శనివారం) నుండి 09.04.2025 (బుధవారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

**గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు మరియు చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 32 నుండి 39 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 19 నుండి 26 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.**

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు 24గంటలలో (04.04.2025 మధ్యహ్నం 0100 గంటల నుండి 05.04.2025 ఉదయం 0830 గంటల వరకు) అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి తరువాత రెండు రోజులలో (05.04.2025 ఉదయం 0830 గంటల నుండి 07.04.2025 ఉదయం 0830 గంటల వరకు) వాతావరణం పొడిగా ఉండవచ్చును చివరి రెండు రోజులలో (07.04.2025 ఉదయం 0830 గంటల నుండి 09.04.2025 ఉదయం 0830 గంటల్ వరకు) అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తారు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 33 నుండి 41 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 23 నుండి 27 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.**

హెచ్చరిక:

మొదటి రోజు: **రాష్ట్రంలోని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.) తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.**

రెండవ రోజు: **హెచ్చరికలు లేవు**

మూడవ రోజు: **హెచ్చరికలు లేవు**

నాల్గవ రోజు: **హెచ్చరికలు లేవు**

ఐదోవ రోజు: **హెచ్చరికలు లేవు**

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నందున రైతులు చెట్ల క్రింద నిలబడరాదు మరియు పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల క్రింద ఉంచరాదు.
- ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్ష సూచనలున్నందున రైతులు విద్యుత్ స్థంబాలు, విద్యుత్ తీగలు మరియు చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండవలెను
- తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నందున కోసిన పంటలను (వరి, మొక్కజొన్న, శనగ, పెసర, మినుము, జొన్న, ప్రొద్దుతిరుగుడు మరియు నువ్వులు మొదలగు పంటలు) ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతానికి తరలించవలెను. మార్కెట్ కు తరలించిన దాన్యం తడవకుండా టార్పాలిన్ తో కప్పి వుంచవలెను.
- కోతకు సిద్దంగా ఉన్న కూరగాయ పంటలను (టమాట, వంగ, బెండ, మిర్చి మొదలగు పంటలు) కోసుకోవాలి.
- పైన తెలిపిన జిల్లాలలో వర్ష సూచనలున్నందున తాత్కాలికంగా పురుగు మందుల పిచికారి చేయడం వాయిదా వేసుకోవాలి.

- నీటి వసతి గల ప్రాంతాలలో పచ్చిమేత కొరకు పశుగ్రాస పంటలుగా జొన్న మరియు మొక్కజొన్న పంటలను వేసుకోవచ్చును, తక్కువ నీటి వసతి గల ప్రాంతాలలో పశుగ్రాస పంటలుగా సజ్జ మరియు బొబ్బర్ల పంటలను వేసుకోవచ్చును.

**వడగళ్ళ వాన మరియు అధిక వర్షాలు కురిసిన ప్రాంతపు రైతులు పాటించ వలసిన యాజమాన్య పద్ధతులు**

- వర్షం ఆగిన తరువాత నేల ద్వారా వ్యాపించే తెగుళ్ళను నివారించుటకు నేల బాగా తడిచే విధంగా 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళ చుట్టూ పోయాలి.
- అధిక వర్షాలు కురిసిన ప్రాంతాలలో పొలంనుండి నీటిని తీసివేసిన తరువాత పంట త్వరగా కోలుకోనుటకు 2% యూరియా లేదా 1% పొటాషియం నైట్రేట్ ద్రావణంను పంటపై పిచికారి చేయాలి.
- అధిక వర్షాల వలన శాకీయ దశలో ఉన్న కూరగాయ పంటలలో నష్టం ఎకువగా సంభవించినట్లయితే తిరిగి మొక్కలను నాటుకోవాలి.
- పడిపోయిన మొక్కజొన్న పచ్చి కంకి దశలో ఉనట్లయితే కంకులను కోసి పచ్చి కంకులుగా మార్కెట్లో అమ్ముకోవాలి.
- అధిక వర్షాలు కురిసిన ప్రాంతాలలో వరి పంటలో అగ్గి తెగులు మరియు గింజమచ్చ తెగులు ఆశించే అవకాశం కలదు. కావున తెగుళ్ళ ఉదృతి గమనించినట్లయితే 1 మి.లీ. ప్రోపికోనజోల్ లేదా 0.4 గ్రా. టెబుకొనజోల్ + ట్రైఫ్లాక్సిస్ట్రోబిన్ లేదా 2.5 గ్రా. ట్రైసైక్లాజోల్ + మాంకోజేబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మామిడి తోటలో పడిపోయిన కాయలను సేకరించి మంచిగా ఉన్న కాయలను మార్కెట్ కు తరలించాలి. పగిలి పోయిన కాయలను అలాగే తోటలో వదిలేసినట్లయితే తెగుళ్ళు ఆశించే అవకాశం ఉన్నది.
- మామిడిలో కాయమచ్చ తెగులు గమనించినట్లయితే 1 గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి